## సంబంధమైన కట్టడపు రాయి నెం. 132

# మనదినములలో తెలియజేయబడిన దేవుడు

## (THE UNVEILING OF GOD IN OUR DAYS)

నిర్గమ 14:24, "అయితే వేకువ జామున యెహొూవా ఆ అగ్ని మేఘ మయమైన స్థంభము నుండి ఐగుప్తీయుల దండువైపు చూచి ఐగుప్తీయుల దండును కలవరపరచి, వారి రథ్రకములు ఊడిపడునట్లు చేయగా వారు బహుకష్టపడి తోలుచుండిరి". అది దేవుడై యున్నాడు ఒక మనిషిగా మారుటకు ఆయన అగ్ని స్థంభమునుండి తన్ను తాను మార్చుకొని యున్నాడు. దానినుండి తన్ను తాను మార్చుకొని తిరిగి ఆత్మగా మారియున్నాడు. అట్లు మనిషిలో జీవించుటకుగాను. ఆయన నిజముగా ఏమై యున్నాడో దేవుడు మనిషిలో పనిచేయుచున్నాడు (రోమా 8:3-4), యేసుక్రీస్తు, అనగా దేవుడు మనిషిలో పనిచేయు చున్నాడు (కొలస్సీ 1:15) ఒక మనిషిలో, అదే ఆయనయై యున్నాడు. ఆయన అగ్ని సంభము నుండి మారి అప్పుడు లోనికి వచ్చి యున్నాడు. అది ఇశ్రాయేలు నుండి దేవునిని దాచిన ఒక ముసుకైయుండెను. (నిర్గమ 14:19). మోషే ఆయన దేహము యొక్క ఆకారమును చూసి యున్నాడు. కాని నిజముగా ఎల్లవేళలా అగ్నిస్తంభము వెనుక ఆయన దాచబడి యున్నాడు, అదే దేవుని నుండి బయలు వెళ్ళిన లోగోని యున్నది. (యోహాను 1:1-3) -

ఇక్కడ మనము కనుగొనునది ఏమనగా, పెంతికొస్తు నుండి, దేవుడు మనిషిలో నటించుటలేదు, ఇప్పుడు ఆయన మనిషిలో పనిచేయుచున్నాడు. చూడండి? అప్పుడు, ఆయన మనిషిలో, యేసుగా నటించియున్నాడు (2కొరింథీ 5:17-19) ఇప్పుడు ఈ ఉద్ధేశ్యము కొరకు ఎన్నుకొన్న మనిషిగుండా ఆయన పనిచేయుచున్నాడు. (అ.కా. 2:14-18) దేవుడు, మానవరూపములో యున్నాడు. ఆయన దేవుని రూపము నుండి తన్ను తాను ఒక మానవునిగా మార్చుకొని యున్నాడు. ఇప్పుడు గమనించండి, ఆయన మొదట ప్రవక్తగా వచ్చాడు, మరియు వారు ఆయనను సిలువవేశారు. ఆయన సొంత ప్రజలు ఆయనను సిలువవేశారు. ఆయన మనుష్యకుమారుడుగా వచ్చాడు (మార్కు 2:10: లూకా 9:26).

తరువాత పరిశుద్ధాత్ముడు వచ్చినపుడు, ఆయన దేవుని కుమారుడైయుండెను (రోమా 1:14: అ.కా. 9:20, 1 యోహాను 3:8) దేవుడు ఆత్మయైయున్నాడు (యోహాను 4:24) ఆయన పరిశుద్ధాత్ముడై యున్నాడు, దేవుని కుమారుడు. సంఘకాలములు గుండా ఆయన దేవుని కుమారుడిగా జీవించాడు.

ఇప్పుడు, వెయ్యేండ్లపాలనలో, ఆయన దావీదు కుమారుడుగా యుంటాడు, తన తండ్రియైన దావీదు సింహాసనము మీద కూర్చొంటాడు (యెషయా 9:6-7). లవొదొకియ సంఘకాలములో, వారు ఆయనను బయటయుంచారు. (ప్రకటన 3:20) మరియు లూకా 17:26-30లో ఆయనన్నాడు, ఆయన మనుష్య కుమారుడుగా మరలాబయలు పర్చబడతాడు, ప్రవక్త, దానిలో మిగిలినదంతా నెరవేర్చు ఎ తాడు. చూడండి? లేఖనములు పరిపూర్ణముగా ఏకముగా ముడివేయబడతాయి. దేవుడు, మనుష్య కుమారుడు - దేవుని కుమారుడు - దావీదుకుమారుడు, అదిఏమైయున్నది? ఎల్లవేళలా అది అదే దేవుడై యున్నాడు కేవలము ఆయన ముసుగును, (ఎన్‌మార్ఫ్) మార్చుచున్నాడు. ఆయన కేవలము దానిని మార్చుచున్నాడు. అది ఆయనకు ఒక గొప్ప డ్రామాయై యున్నది. ఆయన దానిని బయటకు నటించుచున్నాడు.

ఆయన మనుష్యకుమారుడిగా, ప్రవక్తగా వచ్చియున్నాడు, ఆచిన్ననీ, తన పాపమంతటితో, ఆ బావినొద్ధ, ఆయనను గుర్తు పట్టింది. ఆమె అన్నది," క్రీస్తు అనబడిన మెస్సీయా వస్తాడని, ఆయన వాటిని చేస్తాడని, మేము ఎరుగుదుము (యోహాను 4:25) చూడండి, ఆమెగుర్తించింది, కారణమేమనగా ఆమె ఒక ముందుగా నిర్ణయించబడిన విత్తనమైయున్నది. అక్కడ వారిలో మిగిలిన వారు, దానిని గుర్తించలేదు. వారు ప్రారంభము నుండియే, పాపములో యున్నారు.

ఏలయనగా, ఆయన తన పాత్రనునటిస్తాడు తె॥త" దారుడు ఆయన తన రూపాన్ని మారుస్తాడు. తరువాత ఆయన దేవుని కుమారుని రూపములో వస్తాడు. సంస్కర్తల కాలము కొరకు, వెస్లీ, లూథర్ అంతా క్రిందవరకు, అప్పుడు మనము కనుకొనునదేమనగా, వారు దానిని ఎంతో కట్టగా కట్టి, సరిగ్గా ఇశ్రాయేలీయులు చేసినట్లుగా, చివరకు ఆయన అంత్యదినములో ప్రత్యక్షమైనప్పుడు, పెంతికొస్తు యుగములో, పరిశుద్ధాత్మగా, వారు దానిని త్రోసివేశారు. ఇశ్రాయేలు చేసిన దానినే వారును చేశారు.

ఇప్పుడు ఆయన ఏమి చేస్తాడు? మనుష్య కుమారుడిగా తిరిగివస్తాడు, మరియు అప్పుడు, దాని నుండి దావీదు కుమారుడుగా తిరిగివస్తాడు. చూడండి, మనము ఎంత దగ్గరలో యున్నామో? మనుష్యకుమారుడు దేవుని కుమారుడు దావీదు కుమారుడు. మలాకీ 4:5-6 ప్రకారము, ఈ ఘడియకు సంబంధించిన మిగిలిన ప్రవచనములు ప్రకారము,

ఈ చివరిదినములలో ఆయన మనుష్య కుమారుడుగా ప్రత్యక్ష మవుతాడు. వారు ఆయనను బయట ఉంచిన తరువాత, ఇక ఎంతమాత్రము ఆయన సంఘముతో పనిచేయడు; బయట యుండి తలుపుతట్టుచున్నాడు. ఇంకనూ, అక్కడ కొన్నిముందుగా నిర్ణయించబడిన విత్తనములున్నవి. ఆయన తప్పక వారి యొద్దకు చేరుకోవాలి.

ఎలోహిం అనుమాటకు భావము, తనకైతానుగా యున్నవాడు," ఆయన ఎల్లప్పుడు "యుండియున్నాడు". దేవుడనగా ఏభావమైనా వస్తుంది, వాటిలో భేధమును చూడండి? అదేమనగా, తన్నుతాను మార్చి వేసుకొన్నాడు. ఆయన, తన్నుతాను కుమ్మరించు కొన్నాడు", (యోవేలు 2:28-32), మరొక మునుకులోనికి, మరొక రూపములోనికి క్రుమ్మరించుకొనియున్నాడు.

ఆయన నుండి బయలువెళ్ళిన మరొక వ్యక్తికాదు, పరిశుద్ధాత్మగా పిలువబడినది కాదు, కాని అది ఆయనే, స్వయముగాయైయున్నాడు. మీకు అర్థమైనదా? ఆయన తన్నుతాను ప్రజలలోనికి కుమ్మరించుకొని యున్నాడు, "నీలోని క్రీస్తు" (కొలస్సీ 1:26-28), ఎంత రమ్యముగా యున్నది. దానిని ఆలోచించుట ఎంత ఆశ్చర్యము, దేవుడు తన్నుతాను మనిషిలోనికి విశ్వాసిలోనికి క్రుమ్మరించు కొనుచున్నాడు." బయటకు క్రుమ్మరించుట," అది ఆయన యొక్క డ్రామాలో ఒక భాగమైయున్నది, అలాగు చేయుట.

సంపూర్ణత అంతయూ దైవత్వమంతయు, యేసుక్రీస్తులో శరీరాకారముగా యున్నది (కొలస్సీ. 2:9-10) ఆయన దేవుడై యున్నాడు. దేవుడు మాత్రమే మూడవ వ్యక్తికాదు లేక రెండవవ్యక్తి కాదు, లేక మొదటి వ్యక్తికాదు; కాని ఒకే వ్యక్తి, దేవుడు మానవ శరీరములో ముసుగు వేయబడినాడు (1 తిమోతి 3:16) ఎలోహిం, ఆదియందు ఎలోహిం యుండెను. (తనకై తానుగా యున్నవాడు, తె॥తు॥దారుడు)

ఇప్పుడు ఈ ఎలోహిం శరీరధారియై మన మధ్య నివశించాడు (యోహాను 1:14-18).

అది ఆయన మార్గములో ఒక భాగమైయున్నది. ఈ మార్గములో ఆయన తన్ను తాను మనకు ప్రత్యక్షపర్చుకొన్నాడు. నిత్యమైన వాక్యము ప్రత్యక్షపర్చాడు, దేవుడు, యెహోవా శరీరముగా చేయబడ్డాడు (యోహాను 1:14). పరిశుద్ధ యోహాను 1:1లో వలె “ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద యుండెను.. ఆది యందు ఎలోహిం యుండెను, ఎలోహిం వాక్యముగా మారెను, మరియు వాక్యము ఎలోహింయై యుండెను. వాక్యము ఎలోహిం అయ్యెను” చూడండి? అది ఒకే కార్యము, కేవలము విప్పబడుచున్నది.

ఇది ఆయన మార్గమైయున్నది. ఆయన డ్రామాలోని భాగములు ఈ మార్గములోనే ఆయన దానిని బయటకు నటించవలసియున్నది. ఆయన తన్నితాను ఒక భిన్నమైన వ్యక్తిగా ఆయన బయలు పర్చుకొనుచున్న మార్గము. మనము మర్త్యులము, మరియు ఆయనకు “ అది తెలుసు, మనము వర్త్యులముగా మాత్రమే గ్రహిస్తాము. మర్త్యులముగా మాత్రమే మనము ఎరుగుదుము. మన పంచేంద్రియ ములు మనలను ఎరుగనిచ్చినట్టుగా మాత్రమే మనము చూసినా లేక చూడకపోయినా, అక్కడ దేవుడున్నాడని మనము చెప్పవలసి యున్నది. ఎలాగైనా మనము దానిని నమ్ముతాము (హెబ్రీ 11:6)

మనము తప్పక దేవుని నమ్మవలసిన మార్గము అక్కడ యున్నది. అది ఎలా యుండబోవు చున్నది? నాకు తెలియదు, దేవుడు అది ఆ మార్గములో యుంటుందని చెప్పాడు, మరియు అది దానిని సర్ధివేస్తుంది. అదృశ్యమైన గొప్పవ్యక్తి ఎవరు? అబ్రహాము దర్శనములలో చూసిన ఈయన ఎవరు?

తిన్నగా చివరకు ఆయన శరీరములో ప్రత్యక్ష పర్చబడ్డాడు. అయినను కుమారుడు “ రాకమునుపు (ఆది 18:1-15), అంతములో దేవుడే స్వయముగా మానవ రూపములో వచ్చి యున్నాడు. ప్రత్యక్షపర్చబడ్డాడు! ఒకప్పుడు ఒక చిన్న వెలుగులో అతడు ఆయనను చూశాడు; అతడు దర్శనములలో ఆయనను చూశాడు. ఆయన స్వరమును అతడు విన్నాడు; ఎన్నో ప్రత్యక్షతలు. అయితే సరిగ్గా వాగ్దాన

కుమారుడు రాకముందు, అతడు ఆయనను మానవరూపములో చూశాడు. ఆయనతో మాట్లాడి యున్నాడు, ఆయనకు మాంసమును పానమును ఇచ్చాడు. చూడండి? గమనించండి, దేవుడు స్వయముగా మానవ శరీరములో ముసుగువేయబడ్డాడు. గుణలక్షణము వలె, చూడండి, అది దేవునిలోయున్నది. ఒక గుణలక్షణము నీ యొక్క తలంపై యున్నది. ఆదియందు దేవుడు, నిత్యుడై యున్నాడు, కనీసము ఆయన దేవుడు కాదు. ఆయన నిత్యుడైనవాడు. ఆయన కనీసము దేవుడై యుండలేదు, కారణము దేవుడనగా ఆరాధనకు మూలమైనవాడు, తె?తా? దారుడు. కాబట్టి ఆయన కనీసము అదికాదు. ఆయన ఎలోహింయైయున్నాడు, నిత్యుడు కాని ఆయనలో తలంపులున్నవి. ఆయన పదార్ధముగా కాగోరియున్నాడు. ఆయన ఏమిచేశాడు? ఆయన ఒక మాటను పలికాడు మరియు ఆమాట పదార్ధముగా మారింది. ఆదికాండమునుండి ప్రకటన గ్రంధము వరకు అది పూర్తిచిత్రమైయున్నది. తప్పు లేదు. అది ఎలోహిం పదార్ధముగా మారుచున్నాడు, ఆప్రకారము, ఆయన తాకబడ వచ్చును, స్పృశించబడవచ్చును. మరియు వెయ్యేండ్ల పాలనలో, అక్కడ ఎలోహిం తన సింహాసనము పై ఆయన ఏలికలతో, ఆయన చుట్టూ కూర్చొంటారు, దానిని ఆయన జగత్తుపునాధికి ముందే నిర్ణయించియున్నాడు (ఎఫెసీ 1:3-5)

ప్రవక్తల గుండా క్రింద వరకు, దేవుడు అగ్నిస్తంభములో తన్నుతాను తెలియ పరచు కొన్నాడు. తరువాత దేవుని యొక్క కుమారునిలోనికి, ఆయన దేవుడై యుండెను చూడండి. అది ఒకే దేవుడు, ఖచ్చితముగా పరిపూర్ణత నుండి పరిపూర్ణతను, మహిమ నుండి మహిమను బయటకు తెస్తున్నాడు. ఆ మార్గములోనే సంఘము వెళుతుంది. (2కొరింధీ 3:18)

గమనించండి, యుగములన్నిటిగుండా, అదే మార్గము, ఆయన ప్రవక్తల ద్వారా (హెబ్రీ 1:1-3) ఆయన తన్నుతాను ప్రత్యక్షపర్చుకొన్నాడు. వారు ఖచ్చితముగా ప్రవక్తలై యుండలేదు, వారు దేవుళ్ళుయై యున్నారు. ఆయన ఆ రీతిగా చెప్పియున్నాడు. దేవుని వాక్యమును మాట్లాడిన వారు, వారు దేవుడు, లోపట ముసుకును ధరించిన శరీరమై యున్నారు. వారు దేవుళ్ళయై యున్నారు. యేసే స్వయముగా చెప్పాడు, "ప్రభువు యొక్క వాక్యము ఎవరికివస్తుందో, వారిని మీ ధర్మ శాస్త్రము ప్రకారము, మీరు దైవములని పిలిచిన యెడల, నేను దేవుని కుమారుడని చెప్పుచున్నప్పుడు, మీరు ఎలా నన్ను దోషిగా చేస్తారు? " (యోహాను 10:34-36; కీర్తన 82:6)

కాబట్టి ప్రవక్త అని పిలువబడు మనిషిలో దేవుడు రూపిదిద్దు కొన్నాడు. (ఆయోను 3:7), చూడండి? ప్రభుయొక్క వాక్యము ఈ మనిషి యొద్దకు వచ్చిందిబీ కాబట్టి అది ప్రవక్తకాదు, ప్రవర్త ఒక ముసుగై యున్నాడు, కాని వాక్యము దేవుడై యున్నాడు. మనిషి యొక్క మాట ఆరీతిగా ప్రవర్తించదు. నా భావమును మీరు చూశారా? అది ప్రకారము ప్రవర్తింపదు. కాని మూలముగా ఆది దేవుడై యున్నాడు. చూడండి, ఆయన ఒక/ మానవుని రూపములో యున్న దేవుడైయున్నాడు, “ఒక మనిషిగా పిలవబడ్డాడు. గమనించండి, ఆయన తన స్వభావమును ఎన్నడూ మార్చలేదు, కేవలము ఆయన రూపమును మార్చాడు. హెబ్రీ 13:8, చెప్పింది, “ఆయన నిన్న, నేడు, నిరంతరము ఒకే రీతిగా యున్నాడు.” కాబట్టి ఆయన వచ్చినప్పుడు, ఆయన స్వభావమును మార్చలేదు. ఆయన ఎల్లప్పుడు ఆ ప్రవక్తయై యున్నాడు. యుగములన్నిటిగుండా క్రిందకు, అదే వార్యము, వాక్యము, వాక్యము, వాక్యము, వాక్యము చూడండి? ఆయన తన స్వభావమును మార్చలేదు, కాని ఆయన తన రూపమును మార్చాడు. ఆయన కేవలము తన మునుకును మార్చియున్నాడు.

నా బిడ్డ జన్మించినపుడు, నేను భర్తనుండి మారియున్నట్లుగా, తరువాత నేను తండ్రినైయున్నాను. నామనముడు జన్మించినపుడు, నేను అప్పుడు తాతనై యున్నాను. చూడండి? కాని నేను మారలేదుబీ అది ఇంకనూనేనే, చూడండి? అది దేవుడై యున్నాడు.. చూడండి, ఇది కేవలము నీరూపమును మార్చుతుంది.

అయితే అది ఎల్లవేళలా ఒకే వ్యక్తియై యున్నాడు, అదేవ్యక్తి, ఎల్లవేళలా అదే దేవుడు. ఈ మార్గములో ఆయన ప్రజలకు తన్నుతాను బయలుపర్చు కొనుచున్నాడు. అలా చేయుట ద్వారా గమనించండి, అగ్ని సంభము యుగముగుండా, తన ప్రజలకు ఆయన తన్ను తాను బయలు పర్చుకొన్నాడు. యేసు కాలములో, ఆయన తన ప్రజలలో తన్నుతాను బయలు పర్చుకొన్నాడు. పరిశుద్ధాత్మ యొక్క యుగములో, దేవుని కుమారుడిగా ప్రజలు ఆయనను ఎరిగి తెలుసుకొనునట్లుగా చేయటానికి ఆయన ఎల్లప్పుడు ఆయన ప్రజలకు ఆ ప్రకారము తన్నుతాను బయలు పర్చుకొంటాడు. ఆయన దేని క్రిందనో ముసుగు వేయబడి యున్నాడు. గమనిచండి, అదే మార్గములో లేక అదే స్వభావముతో, ప్రతిసారి.

సిలువ నొద్ధ విమోచనా కార్యమును చేయుటకు, దేవుడు యేసులో ముసుగు వేయ బడ్డాడు (కొలస్సీ 1:13-20) దేవుడు ఆత్మగా చనిపోలేదు. ఆయన నిత్యుడై యున్నాడు. అయితే మరణము యొక్క భాగమును నటించటానికి, ఆయన ఒక ముసుకును ధరించవలసియున్నది. ఆయన చనిపోయాడు, కాని ఆయన దేవుని రూపములో ఆయన దానిని చేయలేడు. కుమారుని రూపములో ఆయన దానిని చేయవలసి యుండెను, - మనుష్య కుమారుడిగా, భూమి మీద చూడండి? ఆయన కుమారుని రూపములో యుండవలసి యుండెను. తరువాత ఆయన పెంతికొస్తు నొద్ద తిరిగివచ్చినపుడు, ఆయన మరలా దేవుని కుమారుడయ్యెను. ఈ ఆలోచన అర్థమైనదా?

శాపమును తీసివేయుటకు, విరుగుడుగా ఆయన కన్య కగర్భమున జన్మించవలసి యుండెను (యెషయా 7:14; గలతీ. 3:13-14). నా భావము చూశారా? కాబట్టి, అది లైంగిక కార్యమై యుండెను (ఏదెను తోటలో) ఆయన దానిని తన సొంత రాకడలో ఋజువు చేసెను; ఆయన లైంగిక కోర్కె ద్వారా రాలేదు, కాని కన్యక జన్మద్వారా వచ్చాడు. ఆయన తనముసుకను యెహోవా నుండి యేసుకు మార్తెను ఆయన నటించుచున్న డ్రామాలో దేవుడు నిలువ నొద్ద నటించుటకు, విమోచనా కార్యమును తీసుకొనుటకు, ఆయన.. గ్రీకు వారు ఆయనను చూడగోరారు (యోహాను 12:20-25). వారు తత్వవేత్తలు, వారు గొప్ప మనుషులు. మార్సు కొండపై పౌలు వారికి భోదించినట్లుగా వారు దేవుని పట్లగొప్ప భావనను కలిగి యున్నారు. (అ?కా? 17:16-31). వారు ప్రపంచమును సైన్సులోనికి, విద్యలోనికి నడిపించారు. వారు గొప్పప్రజలు కాని ఆసక్తికరమైన కళలు కళా గ్రంధములు నమ్మి పురాణములను ఆరాధించారు కాని వారు ఈ రోగులను స్వస్థపరచి, ముందుగా జరుగబోవు కార్యము తుచ తప్పకుండా జరుగుటకు విను. ఈ మనిషి గూర్చి వారు ప్రేరేపించబడి యున్నారు. వారు కదిలించబడి అతనిని చూడటానికి వచ్చారు. ఇప్పుడు, జాగ్రత్తగా గమనించండి, దీనిని తప్పిపోవద్దు. చూడండి? వారు వచ్చి బెత్సయిదా వాడైన ఫిలిప్పుతో అన్నారు. “అయ్యా మేము యేసును చూడగోరు చున్నాము,” ఫిలిప్పు మరియు మరొక శిష్యుడు యేసును చూడటానికి యేసునొద్దకు వారిని తీసుకొని వచ్చారు.

ఇప్పుడు యేసు వారితో అన్న మాటలను గమనించండి, కారణము ఆయన ఎవరైయున్నారో చూడటానికి, వారు ఆయన యొద్దకువచ్చారు. వారు ఆయనను చూడలేక పోయారు. వారు ఆయన రూపమును చూశారు, కాని ఆయన తన ఆలయములో యున్నాడు. (హెబ్రీ 10:3-7) దేవుడు ఆయన ఆలయములో యున్నాడు, మానవ శరీరములో ముసుకు వేయబడినాడు. ఆయన చెప్పిన మాటలు గమనిచండి. గోధుమగింజ భూమిలో పడి చనిపోతేనే గాని, అది బంటరిగా యుండును. ఇప్పుడు మనుష్య కుమారుడు. మహిమపర్చబడబొవు ఘడియ వచ్చియున్నది, చూడండి, ఆయన తప్పక ఈ భూమినుండి వెళ్ళిపోవలసియున్నది. ఆ ఘడియ వస్తేనేగాని, నీవు ఎన్నడూ దానిని చూడలేవు"..

వారు ఎందుకు యేసును చూడలేకపోయారు? దేవుడు ముసుకు వేయబడినాడు, గ్రీకువారికి దేవుడు కావాలి, ఆయన ఇక్కడ యున్నాడు. కాని వారు ఆయనను ఎ చూడలేక పోయారు, ముసుగును బట్టి, ఈ రోజున అదేకార్యమైయున్నది. వారు ఆయనను చూడలేదు, కారణము ముసుగును బట్టి, అది వారి ముఖము పైయున్నది. యేసు ఈ గ్రీకు ఎ వారికి ముసుకు వేయబడినాడు.

అది ఎలాగో వారికి అర్ధము కాలేదు, ఎందుకువారు ఆయనను చూడలేక పోయారు, లి అక్కడ ఒక మనిషినిలబడ్డాడు. వారు దేవుని చూడటానికి వచ్చారు. కాని వారు ఒక మనిషి చూశారు. చూడండి? వారు దేవుని చూడలేక పోయారు, కారణము దేవుడు వారికి " ముసుకువేయబడ్డాడు. ఇప్పుడు దానిని మీ మనస్సులో యుంచుకోండి, దేవుడు ఒక మనిషిలో ముసుకు

వేయబడ్డాడు. వారన్నారు, "దేవుడు తప్ప, ఏ మనిషి ఈ కార్యములు చేయలేడు, మరియు ఇక్కడ ఒక్క మనిషి నిలబడియున్నాడు, ఇంకనూ దేవుని క్రియలు ఆయన యందు బయలుపర్చ బడ్డాయి. చూడండి, దేవుడు ముసుకు వేయబడి యున్నాడని వారు గ్రహించలేక పోయారు. ఆయన ఒక మనిషిలో ముసుగు వేయబడి యున్నాడు, ఆయన ఎల్లప్పుడు ముసుగు వేయబడియున్నాడు కాని, ఆయన వారికి ముసుగు వేయబడ్డాడు, ఆయన తన మానవ ఆలయములో యున్నాడు, దేవుడు తన మానవ ఆలయములో యున్నాడు (యోహాను 2:19-22) ఇప్పుడు చాలా జాగ్రత్తగా

యుండండి: ఆయన నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా యున్నాడు. చూడండి, దేవుడు ముసుకు వేయబడ్డాడు. లోకము నుండి తన్ను తాను దాచుకొచున్నాడు. చూడండి? ఆయన దేవుడై యున్నాడు! ఆ గ్రీకు వారన్నారు."మేము ఆయనను చూడగోరు చున్నాము,"

యేసు అన్నాడు, "గోధుమ గింజ నేలలో పడి చనిపోవాలి" నీవు నీయొక్క ఆలోచనలన్నిటికి చనిపోవలసియున్నావు. నీవు నీయొక్క సొంతతలంపుల నుండి బయటకు రావలసియున్నది.

కాబట్టి గ్రీకువారు ఆయనను చూడలేకపోయారు కారణము ఆయన వారి నుండి ఒక మనిషిలో దాయబడ్డాడు. దేవుడు మానరూపములో ముసుగు వేయబడి యున్నాడు. వారి దృష్టినుండి ఆయన దాచబడ్డాడు. వారు ఒక మనిషిని మాత్రమే చూడగలిగారు. కాని ఆముందుగా నిర్ణయించబడిన వారు దేవుని చూశారు. ఒకరు మనిషిని చూశారు, మరొకరు దేవుని చూశారు చూడండి? అది ఒక మనిషిలో ముసుగు వేయబడిన దేవుడై యున్నాడు. రెంటిని సరిగా చేయుచున్నాడు, కాని నీవు చూడని దానియందు, అదే నీయొక్క విశ్వాసము ఎలాగైనా, నీవు దానిని నమ్ముతావు, దేవుడు మనిషిలో ముసుగు వేయబడ్డాడు. ఆయన శరీరములో యున్నాడు, ఆశరీరమే ఆయనముసుగైయున్నది. దేవుడు ప్రత్యక్షపర్చ బడునట్లుగా, ఆ ముసుగు చించి వేయబడి యున్నది.

ముసుగు శరీరమైయున్నది. ఆముసుకే మనము ముఖాముఖిగా దేవుని చూడకుండా సంఘములో దాయుచున్నది. దేవుని యొక్క దూతలు వారి యొక్క స్థానములలో ఆసనములలో నిలబడియుండుట చూడకుండా మనలను వారి యెద్దనుండి దాయుచున్నది. ముసుకే మనము ఆయనను చూడ కుండా దాయుచున్నది. మనము తెరవెనుక దాచబడియున్నాము, మరియు ఆ తెరయే శరీరము మనము దేవుని యొక్క కుమారులము మరియు కుమార్తెలమై యున్నాము. మనము దేవుని యొక్క సన్నిధిలో యున్నాము, "ఆయన యందు భయభక్తులు గలవారి చుట్టూ దేవుని దూతలు కావలిగా యున్నవి (కీర్తన 34:7) మనము ఎల్లవేళలా, దేవుని యొక్క సన్నిధిలో యున్నాము. "నేను నిన్ను ఎన్నడును విడువను, ఎన్నడును

ఎడబాయను, నేను ఎల్లప్పుడు అంతము వరకు నీకు తోడుగాయుంటాను (హెబ్రీ 13:5-6) అయితే తెర ముసుకు, తె.త.దారుడు. శరీరమై యున్నది. అదే మనలను దేవుని యొక్క సన్నిధి నుండి దూరముగా యుంచుచున్నది. అయితే ఆత్మద్వారా, మనస్సు ద్వారా, మన విశ్వాసము ద్వారా ఆయన మనలను కాయు చున్నాడని మనము ఎరుగుదుము. ఆయన మన ప్రక్కన నిలబడియున్నాడు. ఆయన ఇప్పుడు ఇక్కడ యున్నాడు.

అది ఇక్కడ యున్నది. మనము తప్పక ఎలా జీవించాలో తెరయే మనలను దాయుచున్నది. మనము నిజముగా చేయగోరి కార్యములు, మనము చేయకుండా తెరయే మనలను దాయుచున్నది. దేవుడు శరీరములో ముసుకు ధరించియున్నాడు, మరియు ఆ ముసుకు రెండుగా చించబడింది (మత్తయి 27:45-53), దేవుడు మరలా దేవుడుగా మారాడు, ఆయన దాగియున్న తెరను పైకి ఎత్తి వేశాడు. అదే ప్రభువైన యేసు యొక్క పునరుత్థానము. అది మనకు ఋజువు చేయుచున్నదేమనగా, ఈ తెరలో మనము లోపల దాచబడి యున్నాము, విశ్వాసము ద్వారా దానిని మనము నమ్మి అంగీకరించుచున్నాము. మరియు ఈ తెర రెండుగా చీల్చివేయ బడినపుడు, ఈ నిశ్చయత కలిగి నేను ఎరిగిన వాడనై, నేను ఆయన సన్నిధిలోనికి వెళతాను, “ఆయన పునరుద్ధాన శక్తిలో నేను ఆయనను ఎరుగుదును”,

(ఫిలిప్పీ 3:7-11) యేసుక్రీస్తు రాకడనొద్ద, మరలా ఈ తెరపైకి లేపబడుతుంది. ఆయన దావీదు సింహాసనమును అధిష్ఠించినపుడు, పరిపూర్ణమైన విధానములో, చివరకు నేను, నా రక్షకుడిగా, నా దేవుడిగా ఆయనతో మాట్లాడుతాను. అది పరిపూర్ణము చేయబడిన తరువాత ఈ తెరలో సదాకాలము మనము జీవిస్తాము, అయితే ఈ తెర దానిలో పాపమును కలిగియున్నది. (2)

యేసే ఆ దేవుడు, ముసుకు వేయబడ్డాడు. మరియు ఆయన కల్వరిలో చనిపోయినపుడు, దేవుడు అగ్నిని మరియు మెరుపులను పంపి, తెరను పైనుండి క్రింద వరకు చీల్చివేసి, పూర్తి కరుణా పీఠమును తేటగా చూపించాడు (మత్తయి 27:45-53). అయితే వారు దానిని చూచుటకు ఎంతో గ్రుడ్డి వారైనారు. పౌలు చెప్పి యున్నట్లుగా, మోషే ధర్మశాస్త్రము చదువుచున్నప్పుడు ఇంకనూ, వారి

హృదయముపై ఆ ముసుకున్నది (కొరింథీ 3:7-16) ఓ, సోదరుడా, సహోదరీ, ఆ తెరచించబడి, సిలువమీద వ్రేలాడుచున్న దేవుని తేటపర్చినప్పుడు అదే యూదులు చేసియున్నారు. ఆయన ఎంతో తేటగా కనపడ్డాడు, కాని వారు దానిని చూడలేక పోయారు.

అన్యులు కూడా దానినే చేసియున్నారనుటకు అది సాధ్యమేనా? ఓ దేవా! దేవుని కుమారుని యొక్క సంఘకాలములను కలిగియున్నప్పుడు; అయితే ఇప్పుడు, పెంతికొస్తు నుండి మనము కలిగియున్న ఈ సంఘశాఖలు, ఆచారపు తెరలు, ఈ కార్యములు చించి వేయబడియున్నవి. "అద్భుతములు జరుగుదినములు జరిగి పోయినవి", అని ప్రజలు చెప్పుట, ఈ తెరను దేవుడు పైకిలేపి దానిని తేటగా చూపించాడు, మరలా వారు దానిని సిలువవేయుటకు సిద్ధముగా యున్నారు. ఖచ్చితముగా అమాధిరిగానే, అక్కడ వారి యొక్క దేవుడు సిలువ మీద వ్రేలాడు చున్నాడు, కానివారు దానిని చూచుటకు ఎంతో గ్రుడ్డి వారయ్యారు. ఆయనను తేటగా చూపించి యున్నది, ఇంకనూ వారు దానిని చూడలేరు! ఎ వారు గ్రుడ్డివారుగా చేయబడ్డారు. దేవుడు ఒక్క మనవునిలో ముసుకు వేయబడ్డాడు ! మీకు గుర్తున్నదా. దాని తరువాత ఆయన తిరిగి పౌలు యొద్దకు వచ్చాడు (9)

(అ॥కా॥ 26:12-15) మరియు చెరలో యున్న పేతురు నొద్దకు వచ్చాడు (అ॥కా॥ 12:5-10) ఒక అగ్ని స్థంభముగా కాబట్టి ఈ చివరి దినములో, వాక్యమును వెలుగును చూపించుటకు, ఆయన తిరిగి ఒక అగ్నిస్తంభముగా రావలసి యున్నాడు (జకర్యా 14:6-7), ఆచారములు తుడిచి వేయబడియున్నవి. దానిని ఏదియు భాదించ బోవుట లేదు. అది ఎలాగైనా సంభవించ బోవుచున్నది. దేవుడు ఆ సంఘ శాఖలను మరియు ఆచారములను క్రిందికిచించి వేసియున్నాడు..

ఆయన ఎవరైయున్నాడో చూపుటకు దేవుడు తెరను చించివేయుచున్నాడు చూడండి. ఇక్కడ తెరచించి వేయబడినప్పుడు, మనము కనుగొంటాము, ఇప్పుడు, ఒకప్పుడు, ఒక మనిషి (పాత ఆలయములో) ఆ తెరుగుండా నడిచివెళ్ళితే, అది ఆకస్మిక మరణమైయున్నది. ఇప్పుడు దాని గుండా వెళ్ళకపోతే మరణమైయున్నది! (హెబ్రీ 9:5-14) ఆమెన్. దేవునిని ఆయన శక్తిలో చూచుటకొరకు, ఆ ఆచారపు తెరను నీవు బ్రద్దలు చేయకపోతే, ఆ సంఘశాఖాగోడను బ్రద్దలు చేయకపోతే, అది

మరణమై యున్నది. ఒకప్పుడు దానిలోనికి వెళ్ళుట మరణమై యుండెను, ఇప్పుడు దానికి బయటయుండుట మరణమై యున్నది. పూర్తి కరుణా వీటము తేటగా కనబడు చున్నది. ఎవరైనను దానిని చూడవచ్చు. తెర వేయబడింది, దేవునికి తేటగా కనబడు చున్నది. ఎవరైనను దానిని చూడవచ్చు. తెరచివేయబడింది, దేవునికి మహిమ! పూర్తి కరుణాపీఠము తేటగా దృశ్యములోనికి వచ్చింది. (రోమా 3:23-26; హెబ్రీ 4:14-16)

మన వంటి దుష్టులైనవారిపై దేవుడు ఎలా కనికరమును చూపాడో, ఆయన తన్నుతాను దాచుకొన్నప్పుడు, అది ఒక మర్మమై యున్నది ఇప్పుడు అది సంపూర్ణమైన దృశ్యములో యున్నది, వాక్యము ద్వారా బయపర్చబడియున్నది. అది ఎల్లప్పుడు, ఎడతెగకుండా, వాక్యమై యున్నది. దానిని పైకి తెరచునది వాక్యమై యున్నది. యేసు చని పోయినప్పుడు, ఆ దినము యొక్క ప్రజలు దేవుని వాక్యమును ఎరిగి యుంటే, ఆయన ఎవరై యున్నారో చూసియుండేవారు.

“అలాగైతే అది ఎవరు? ఎందుకు తెరచింపబడింది? గుర్తుంచుకోండి, దానిలోకి వెళ్ళుట మరణమై యున్నది. ఎవరూ దానిని చూడలేరు. మోషే దానిని ఒక రూపములో చూశాడు, అది ఒక మనిషి వీపువలెయున్నది (నిర్గమ 33:22-23) మంచిది, ఇక్కడ అదియున్నది. రక్తము కారుచున్నవీపు, అదే మనిషి! అది ఏమైయున్నది? దేవుడు వారికి కరుణాపీఠమును చూపగోరియున్నాడు. కాబట్టి దేవాలయములోని తెర, పైనుండి క్రిందకు, దేవుని యొక్క హస్తముతో చించివేయబడింది, అది దేవునిని తేటగా చూపింది. అది సిలువ మీద వ్రేలాడుచున్న యేసుక్రీస్తుయై యున్నాడు, కరుణా పీఠము (కీర్త 22:6-18) (యెషయ 53:1-12) మత్తయి 27:32-54) అది ఏమైయున్నది? ప్రజలు దానిని చూచుటకు ఎంతో గ్రుడ్డి వారయ్యారు.

ఇప్పుడు, అది మరలా పునరావృత్తమైనది వారి ఆచారములు! ఎలా, అప్పుడు, పెంతికొస్తు దినమున వాక్యము వచ్చి.“దేవుని యొక్క కుమారుని”, రూపములో యుండెను. మరియు వారు, రోములోని నైసీయా వద్ద దానిని శాఖగా చేయుట ఆరంభించారు.

మరియు, మొదటి సంగతి, వారు మెథడిస్టు, బాప్టిష్టు, ప్రెస్బిటేరియన్, పెంతికొస్తులలోనికి వెళ్ళారు, అది ఒక ఆచారమును శాఖగా చేసింది. చివరకు ఒక మనిషి తాను ఎక్కడ నిలబడ్డాడో ఎరుగడు.

అయితే, దేవునికి మహిమ చివరిదినములలో ఆయన దానిని చేస్తానని వాగ్దానము చేశాడు. వాక్యమును తేటయైన దృష్టితో చూపుతాడు, మనముందు మరలా తెరుస్తాడు, చూడండి, తిరిగి పైకి తెరుస్తాడు.

గమనించండి, ఇప్పుడు దానికి దూరముగా యుండుట మరణమైయున్నది. నీవు తప్పక ఈ తెరగుండా లోనికి వెళ్ళాలి. లేనిచో నీవు వెళ్ళలేవు (హెబ్రీ 10:19–21) దేవుడు ఎలా వారిపై కనికరమును చూపాడు. అయితే అది ఏమైయున్నదో గుర్తుంచుకోండి, ఆ తెర వెనుక ఏమియున్నదో దేవుడు దానిని ప్రత్యక్షపర్చు చుండెను. ఆ తెరవెనుక ఏమి యున్నదో గమనించండి, వాక్యము ! దేనిని అది ముసుగు వేసింది? వాక్యమును! అది ఏమైయున్నది? అది మందసములో యున్నది. ఆముసుగు దాచినది వాక్యమై యున్నది. చూడండి? యేసు వాక్యమై యున్నాడు, మరియు ఆయన వాక్యమై యున్నాడు. దానిని ఆయన శరీరము ముసుకు వేసింది.

ఈ రోజున, ఆ చారపు ముసుగుమరలా వాక్యమును దాచిపెట్టింది. "అది అలాగు కాదు," అని చెప్పుచున్నారు. కాని అది అలాగుయైయున్నది! దేవుడు దానిని గూర్చి సాక్ష్యమిస్తు న్నాడు. ప్రతి ఒక్కరి ముందు తన్నుతాను ప్రకాశముగా బ్రద్దలు కొట్టుకొను చున్నాడు. వారు ఎ దానిని చూచుటకు తప్పి పోతారు, దేవా, మాకు కనికరమును చూపుము!

గమనించండి, పాత్యలయములో, పాత సముద్రవత్మల తోళ్ళక్రింద అది ముసుకు వేయబడింది, అది వాక్యమైయుండెను, ఆవాక్యమే రాతి పలకలపై ప్రత్యక్ష పర్చబడెను (నిర్గమ 25:10–22 ఆ పాత ఆలయములో, తెరలోపట, ఆవెనుక ఏమియుండియున్నది? యెహోవా ఎవరు? ఆవెనుక ఏది దాచబడింది? తెర దేనిని దాచుచుండెను? ఓ హల్లెలూయ తెరదేనిని దాచుచుండెను? అది వాక్యమును దాచు చుండెను. తెర, పాత సముద్రవత్సల తోళ్ళు, దాచబడి యున్నది, సహజమైన వారి నేత్రములకు దానిని దాచియున్నవి. దానివెనుక, ఇంకా. సుముఖపు రొట్టెయున్నది, దాని వెనుక, ఇంకా షకీనా మహిమయున్నది. కాని అది అంతా వారి నుండి దాచబడియున్నది. అది అంతయూ దాచబడియున్నవి. దేవుని యొక్క మహిమ అంతయూ తిన్నగా వెనుక, సముద్రవత్సలతోళ్లు క్రిందయున్నది. అది సత్యము, అంతయూ సహజమైన నేత్రమునకు దాచబడియున్నది.

తరువాత దేవుడు, కృపద్వారా, వారు చూచుటకు తెరనుచించినపుడు, వారు ఎంతగానో వారి యొక్క ఆధారములలో చుట్టబడియున్నారు. అది ఇంకనూ, ఈ రోజు వరకు దాచబడియున్నది.

ఇప్పుడును అదే! మహిమ, పరిశుద్ధాత్మయొక్కశక్తి, షకీనా మహిమ విశ్వాసిమీదకు వస్తుంది. ఇప్పుడు నాభావము నిజమైన విశ్వాసి, దేవుని యొక్క క్రియలు, దేవుని వాక్యమును నమ్ముటకు, విశ్వాసము అతనిలోనికివస్తుంది, అది అంతయూ వారినేత్రములకు దాచబడియున్నది వారంటారు. ఆ కార్యములు గురించి పోయినవి, మీరు చూడండి. వారు ఇంకనూ ఆ తెరక్రింద జీవించుచున్నారు.

చిన్న వారలారా మీరు ఇంకా ఎంతమాత్రము, అ తెరక్రింద లేరు, దేవుడు సంపూర్ణమైన చూపుతో నీలోనికి వచ్చాడు. దేవుడు మన అందరిని సంపూర్ణముగా చూస్తున్నాడు. దాచబడింది. అదే ఇప్పుడు!

మహిమ అంతయూ దాచబడింది, క్రీస్తులో మనకొరకు దాచబడింది, వాక్యము ఆయనే మన ఆలయమై యున్నాడు. గమనించండి, దేవునిలో యున్న మహిమ అంతయూ, వాక్యములో యున్నది. (కొలస్సీ 2:9-10) దేవుని యొక్క దీవెనలన్నియూ వాక్యములో యున్నవి. అది అవిశ్వాసులకు, ఆచారముల ద్వారా దాచబడింది. నాభావమును చూశారా? కాని అది అంతయూ క్రీస్తులోయున్నది (యోహాను 1:16).

దేవునిలో యున్నదంతయూ, ఆయన తన్నుతాను ఖాళీ చేసుకొన్నాడు, కెనోస్, క్రీస్తులోనికి వచ్చాడు; వనము క్రీస్తులో, తెరవెనుక యున్నాము.

తెరలోనికి రండి! ఆయన క్రీస్తు, వాక్యమైయున్నాడు, మనము ఆయనలో వున్నాము! అప్పుడు మనము, ఆయనలో యుండగా, మనము ఇంకనూ మతస్థులకు మరియు ఈ లోక వేధాంతులకు ముసుకు వేయబడియున్నాము..

కాబట్టి, ఇప్పుడు ఆయనకున్న దానంతటిలో, పాలుపొందుటకు మనము, ఆహ్వానించబడి యున్నాము. మనము ఆయన మహిమలో పాలుపొందుచున్నాము. మనము ఆయన యొద్దకు ఆహ్వానించబడ్డాము, అది అవిశ్వాసులకు మరుగు చేయబడింది, మానశరీరపు తెరద్వారా, చూడండి? ఆమహిమ వారికి తెలుసు,

దానిని గూర్చివారు చదువుతారు, అది వాక్యములో యున్నది. “దేవుని యొక్క మహిమ”, అది వారికి కేవలము మాటగాయున్నది. మనకైతే, అది ఒక ప్రత్యక్షత అది ఎంతమాత్రము మాట కాదు: అది ఒక యథార్థత! ఆమెన్!

ఇప్పుడు అది మనకు కేవలము వ్రాయబడిన వాక్యము మాత్రమేకాదు, అది ఒక యథార్థతయై యున్నది. మనము ఆయనలో యున్నాము (కొలస్సీ 1:26-27) ఇప్పుడు మనము ఆనందించుచున్నాము. ఇప్పుడు మనము ఆయనను చూచు చున్నాము. ఇప్పుడు మనము ఆయనను చూస్తాము, వాక్యము, తన్నుతాను ప్రత్యక్ష పర్చుకొనుచున్నాడు. అది బయట దాచబడింది, ఏలయనగా అది మానవ శరీరములో ముసుగువేయ బడింది. అది ఇంకనూ ముసుకు వేయబడింది.

మనము క్రీస్తులో యున్నాము (1కొరింథీ 12:13) ఇప్పుడు అప్పటివలె, నిజమైన విశ్వాసులందరు ఆయనను చూస్తారు. ఈ దిశపు వాగ్దాన వాక్యము బాహాటముగా ప్రత్యక్ష పర్చబడింది. మీరు స్వీకరించ గలిగినట్లైతే అది ఒక పెద్దమాట. చూడండి? నిజమైన విశ్వాసులందరూ, వాక్యములో యున్నవారందరూ, దేవునిని బాహాటముగా చూస్తారు. తెరచించి వేయబడింది, దేవుడు బాహాటముగా నీముందు నిలబడ్డాడు ప్రత్యక్ష పర్చబడ్డాడు.. చూడండి? దేవుడు బాహాటముగా ప్రత్యక్షపర్చబడ్డాడు.

దీనిని చేయాలంటే, పాతశాఖా సాంప్రదాయపుతెర తప్పక చించివేయబడాలి. దీనిని చేయాలంటే, మన శాఖా సాంప్రదాయపు తెరలు, దేవుని ఆత్మయొక్క అగ్ని ద్వారా, వాక్యమైన ఖడ్గము ద్వారా, తప్పక తెగగొట్టబడాలి (ఎఫెసీ 6:17) ఎల్లప్పుడు ఆయన వాక్యము, ఆయన ఖడ్గమైయున్నది. చూడండి? ఆ రోజు ఆయన తనమును తీసుకొన్నాడు. సంపూర్ణమైన అగ్నితో, ఆ తెరను పైనుండి క్రిందకు చీల్చివేసి యున్నాడు. ఈ రోజున అదే వాక్యముతో అదేకార్యమును ఆయనచేస్తాడు. “నా ఆచారము. నా సిద్ధాంతముల పట్టిక కాదు, నా క్రైస్తవ మత సూచనల పట్టికకాదు. కాని ప్రభువు యొక్క ఖడ్గము తెరను క్రిందకు చీల్చి వేసింది.. మరియు నీవు తేటయైన స్థితిలో దేవుని చూస్తావు, ఆయన వాక్యములో ప్రత్యక్షపర్చబడుట. అది చూచుట ఎలాటి మహిమకరమైన వీక్షణ! దేవుని యొక్క పరిశుద్ధాత్మ అగ్ని, ఆయన ఖడ్గము, దానిని చీల్చి వేసింది, వాక్యము సంఘశాఖా తెరను చీల్చి వేస్తుంది.

అక్కడ అది దేవునిని తేటగా చూపింది, గొప్ప యెహోవా, అది శరీరధారియైన ఆయన వాక్యము, ఆదినమునకు వాగ్దానము చేయబడి వాక్యము. మీరు దానిని గ్రహిస్తారా? చూడండి? ఖడ్గము, ఈ దినపు వాగ్దానము, ఈ దినమున, ఎలా తప్పక యుండవలసి యున్నదో, దేవుడు తన ఖడ్గమును తీసుకొని సంఘశాఖా తెరను చీల్చివేసి, వెనక్కిలాగాడు, మరియు ఆయన అక్కడయున్నాడని తన్నుతాను ప్రత్యక్ష పర్చుకొన్నాడు, ఇంకనూ అది అదే అగ్ని స్థంభమై యున్నది. గమనించండి, ఈ దీనము వాగ్దానమునకు, అది ప్రత్యక్షపర్చబడిన వాక్యము.

Reference:

[1] "The Unveiling of God" (64-0614M), 58-59, 68-104,

111-121, 127-128, 228-250, 253-255

[2] "Hebrews Chapter 6 Part 3" (57-0915M), par. 590, 596

Spiritual Building-Stone No. 41 (new 2016) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg, Germany, www.biblebelievers.de

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, reading material co until every predestinated seed of God has heard it.

(Bro. Branham in "Conduct-Order-Doctrine.pg. 724)..

Daniel Kattupalli
(PO) Kuntamukkala, (Via) G.Kondun
Krishna Dist, A.P.Pin-521 230. Cell : 7337055758